ప్రజాశక్తి

ఆదివారం 20 ఆగస్టు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

శ్రేణుల ఉత్సాహం నడుమ

సందడిగా లోకేష్ పాదయాత్ర

- బ్యారేజి వద్ద ఘన స్వాగతం
- కనిపించని ఎంపి కేశినేని

బ్యారేజి వద్ద ఘన స్వాగతం దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడ, వన్‌టౌన్, అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. గుంటూరు జిల్లా తాడేపల్లి నుంచి వచ్చిన పాదయాత్ర ప్రకాశం బ్యారేజ్ వద్ద విజయవాడలోకి అడుగుపెట్టింది. లోకేష్‌కు బ్యారేజీ వద్ద ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చిన టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానాలు ఘన స్వాగతం పలికారు. వివిధ వేషధారణలు, డప్పు వాయిద్యాలతో వన్‌టౌన్ రథం సెంటర్ మారుమోగిపోయింది. పాదయాత్ర కెనాల్‌రోడ్డులో వినాయకుడిగుడి, కాళేశ్వరరావు

(మిగతా 6లో)

పంచాయతీ ఉప ఎన్నికల్లో వైసిపిదే ఆధిక్యం

వత్సవాయి మండలం పెదమోదుగపల్లి సర్పంచ్‌గా ఎన్నికైన కళ్యాణం విజయలక్ష్మి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, విజయవాడ : గ్రామ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అకాల మరణం, రాజీనామాల కారణంగా శనివారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని పలు పంచాయతీలకు, వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఈ ఫలితాల్లో వైసిపి హవా కనిపించింది. ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు సర్పంచ్, మూడు వార్డు పదవులకు జరిగిన ఎన్నికల్లో రెండు సరంచ్‌లను వైసిపి గెలుచుకుంది. మూడు వార్డులో రెండు వైసిపికి దక్కగా, ఒకటి టిడిపి గెలుచుకుంది. ఇప్పటికే ఒక వైసిపి సర్పంచ్ ఏకగ్రీవం అయ్యింది. అలాగే తొమ్మిది వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవం కాగా, వీరిలో

(మిగతా 6లో)

కొత్త కియా సెల్టోస్‌కు భారీ బుకింగ్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కొత్త కియా సెల్టోస్‌కు భారీ బుకింగ్స్ అవకాశం వచ్చాయని, ఎక్కువ మందిని ఆకట్టుకుంటుందని కియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో జిన్ పార్క్ తెలిపారు. నగరంలోని కియా డీలర్‌షిప్ నందు ఆయన మాట్లాడుతూ సరికొత్త కియా సెల్టోస్ కేవలం ఒక నెలలో 31,716 బుకింగ్‌లను సాధించినట్లు తెలిపారు. కియా సెల్టోస్ రు. 10.89 లక్షల నుండి రు. 19.99 లక్షల మధ్య ఎక్స్ షోరూమ్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈకారులో అధునాతన 17 ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. కస్టమర్లకు అనుగుణంగా ఎప్పటికపుడు వినూత్నంగా కారును ఆధునీకరించి మార్కెట్లోకి తీసుకువస్తున్నట్లు తెలియచేశారు. రానున్న కాలంలో ఇంకా సరికొత్త కార్లను తీసుకురానున్నట్లు తెలియచేశారు.

21 నుండి జీ ఛానల్‌లో సరికొత్త కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రేక్షకులకు విజ్ఞానం వినోదాన్ని అందిస్తున్న జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 21వ తేదీ నుండి సరికొత్త కార్యక్రమం జగద్ధాత్రి ప్రారంభమవుతుందని ఛానల్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనూరాధ గూడురు తెలిపారు. ఈసందర్భంగా నగరంలోని ఛానల్ కార్యాలయంలో మాట్లాడుతూ మహిళల కోసం ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. దీప్తి మన్నె, దర్శి చంద్రప్ప ప్రదాన పాత్రలలో నటించిన జగద్ధాత్రి ఈనెల 21వ తేదీ నుంఇ రాత్రి 7.30 గంటలకు ప్రసారమవుతుందని తెలిపారు. చక్కటి సందేశంతో పాటు ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సమాజంలో ఆదర్శవంతమైన మహిళగా జీవిస్తూనే సత్యాన్వేషన్ సాగిస్తూ న్యాయం కోసం పాటుపడే ఓ శక్తివంతమైన మహిళ కథగా రూపొందించినట్లు తెలిపారు.

ఓపెన్ వర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు తేదీ మార్పు

ప్రజాశక్తి- నందిగామ : రెగ్యులర్ ఇంటర్మీడియేట్, ఓపెన్ ఇంటర్, ఐటిఐ పాలిటెక్నిక్, రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ బి.ఎ,బి.కామ్ బి.ఎస్.సి డిగ్రీ కోర్స్‌లలో ప్రవేశాలు పొందటానికి ఆఖరు తేదీని సెప్టెంబర్ 5 వరకు పొడిగించారని కె.వి.ఆర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఏలూరి పిచ్చేశ్వర రావు తెలిపారు. ఆలస్య రుసుము రూ.100తో సెప్టెంబర్ 20 వరకు, రూ.200తో సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. 7382929685 మొబైల్ నెంబర్ సంప్రదించాలని కోరారు.

జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

ప్రజాశక్తి - రెడ్డిగూడెం: జాతీయ కుటుంబఆరోగ్య సర్వేలో భాగంగా 19 నుండి 22 వరకు రెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్నేరావుపేట, సీతారాంపురం గ్రామాల్లో కేంద్ర బందం పర్యటించి ఆరోగ్య సేవల గురించి ప్రజల వద్ద నుండి సమాచారం సేకరించుటకు గానూ ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ సర్వే ప్రభుత్వం వారు' సిగ్మా' అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి ప్రజలను జాగతం చేయడం కోసం డాక్టర్ ఎం.సుహాసిని జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి గ్రామంలో పర్యటించారు.

పేదల సంక్షేమమే జగనన్న ఆకాంక్ష

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రజలందరూ సంతోషాలతో జీవించాలన్నదే మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. శనివారం ఉదయం 7వ సచివాలయం పరిధిలోని 15, 18 వార్డులలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రజలకు సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ ప్రభుత్వం నుంచి చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వాలకు భిన్నంగా పాలన సాగిస్తూ ప్రజల ప్రతి కష్టంలో అండగా ఉంటూ ప్రజలందరికీ నమ్మకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి- తిరువూరు : మండల లీగల్ సర్వీస్ అథారిటీ, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. సమాచార హక్కు, మానవ హక్కుల, వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ఫోక్సు చట్టాల గురించి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.మోతీ లాల్, పలువురు న్యాయవాదులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి షేక్ బడేమియా, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పంటలను ఇ-క్రాప్‌లో తప్పక నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఖరీఫ్‌లో రైతాంగం చేపట్టిన వరి పంటను ఇ-క్రాప్‌లో తప్పక నమోదు చేయడంతో పాటు అధికారుల సమన్వయంతో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ఖరీఫ్‌లో పంట నమోదు, రైతుల నుండి ధాన్యం కొనుగోలు అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్ వివిధ శాఖల అధికారులతో డిపిసి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు 1 లక్ష 13 వేల ఎకరాలలో వరి పంటను చేపట్టే అవకాశం ఉందన్నారు. 1లక్ష 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందన్నారు. తిరువూరు, విజయవాడ రూరల్, జగ్గయ్యపేట మండలాలలో రైతులు వరి పంటను చేపడుతున్నారన్నారు. జిల్లాలో 223 రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి రైతు తన పంటను ఇ-క్రాప్‌లో తప్పక నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఖరీఫ్ రబీ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలులో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సుమారు 3 లక్షల గోనె సంచులు అవసరమవుతాయని ప్రస్తుతం 1లక్ష 39 వేల గోనె సంచులు రైస్ మిల్లర్ల వద్ద సిద్దంగా ఉన్నాయన్నారు. అవసరమైతే ధాన్యం సేకరణ జరగని జిల్లాల నుండి గోనె సంచులను సరఫరా చేసేలా ఆయా జిల్లా అధికారులను సంప్రదించాలన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని గోడౌన్‌లకు తరలించేందుకు ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్లను ఖరారు చేసేలా పౌరసరఫరాల ఉన్నతాధికారులను సంప్రదించాలని చూచించారు. ధాన్యం సేకరణకు అవసరమైన టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ, హెల్పర్ ఫోస్టులను సెప్టెంబర్ 10వ తేది లోగా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లర్స్ రైతుల నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిపిఎస్ ట్యాగింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు.ఖరీఫ్‌లో రైతాంగం నుండి ధాన్యం సేకరించి గిట్టుబాటు ధర కల్పించడం ద్వారా ప్రభుత్వం అశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఆర్‌డివోలు ఆర్ రవీంద్రరావు, వైవి ప్రసన్నలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్ నాగమణమ్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, డిఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా సహకార శాఖ అధికారి సిహెచ్ శైలజా, రైస్ మిల్లర్ల జిల్లా అధ్యక్షులు వీరయ్య, మార్క్‌ఫెడ్ డియం నాగమల్లిక, తదితరులు ఉన్నారు.

మినిమం టైం స్కేల్ ఎంప్లాయిస్ సర్వీసులను క్రమబద్ధీకరించాలి

'సిఎం వేడుకోలు సభ' జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ విభాగాలలో 25 -11- 1993 ముందు నియమింపబడి ఎన్.ఎం.ఆర్ /మినిమం టైమ్ స్కేల్ /ఫుల్ టైం -పార్ట్ టైం కంటింజెంట్ ఎంప్లాయిస్‌గా పనిచేస్తున్న వారి సర్వీస్ సీనియార్టీలను ప్రామాణికంగా పరిగణించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని ఏపీ జి ఈ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వి. ఎస్ చలం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈరోజు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం నందు ఎన్ ఎం ఆర్/మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో తేదీ 25 -8 -2023న విజయవాడ గాంధీనగర్ ధర్నా చౌక్ నందు నిర్వహించ తలపెట్టిన 'ముఖ్యమంత్రి గారిని వేడుకోలు' సభకు సంబంధించిన వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎస్ వి ఎస్ చలం మాట్లాడుతూ 1988 నుండి 1993 మధ్యకాలంలో ఎన్‌ఎంఆర్ /మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ గా విధులు నిర్వహిస్తూ ఇప్పటికీ గత 30 సంవత్సరాల నుండి సర్వీసులు క్రమబద్ధీకరించకపోవడం వలన వారి జీవితాలు దయనీయ పరిస్థితులు ఎదుర్కొనుచున్నారని రాష్ట్ర ప్రభుత్వం వారి సర్వీసు సీనియార్టీని ప్రామాణికంగా తీసుకొని వెంటనే వారి సర్వీస్ లను క్రమబద్దీకరించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం 2000 సంవత్సరం తర్వాత ప్రవేశపెట్టబడిన కాంట్రాక్టు విధానంలో నియమింపబడిన ఎంప్లాయిస్ సర్వీస్ లను క్రమబద్ధీకరించడానికి ప్రయత్నాలు చేస్తూ ,అప్పటికి 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి సర్వీసు సీనియార్టీ కలిగిన వారిని పర్మినెంట్ చేయుటకు తగు చర్యలు చేపట్టపోవడం వలన 25- 8 -2023 రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న 'ముఖ్యమంత్రి గారిని వేడుకోలు సభ' కార్యక్రమంలో ఎపిజిఇఎఫ్ ఉద్యోగ సోదరులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొనటమే కాకుండా, ఏపీ జిఎఫ్ రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శులు శ్రీ కే వెంకటరామిరెడ్డి, అరవ పాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ గారి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి ఈ అంశం తీసుకువెళ్లి ఎన్ఎంఆర్/ మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ సర్వీస్‌లను క్రమబద్ధీకరించుటకు అవసరమైన చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు. ఈ సభలో పాల్గొన్న నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అధ్యక్షులు ధారా రాంబాబు మాట్లాడారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం లో విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు పి వి ఎస్ మురళీకష్ణ తుపాకుల ప్రతాప్ కుమార్, రాజేంద్ర చేతన్ ,నాగరాజు, ఎన్ ఎం ఆర్ /మినిమం టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక భవానిపురం లో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నరేంద్ర అధ్వర్యంలో సుమారు 100 మంది తెలుగుదేశం,జనసేన పార్టీ కార్యకర్తలు శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వెలంపల్లి మాట్లాడుతు జగన్ సంక్షేమ పథకాలు, అభివద్ధి చూసి టిడిపి నుంచి వైసిపి లో చేరారన్నారు.నారా లోకేష్ విజయవాడ పశ్చిమకు పది నిముషాలు హాల్టింగ్‌కు వచ్చాడని,ఎందుకు వస్తున్నాడో వెళ్తున్నాడో అర్థం కావడం లేదన్నారు. లోకేష్‌కు, దత్తపుత్రుడు వారాహికి, చంద్రబాబు కార్యక్రమాలకు జనాలు లేక చంద్రబాబుకు మతిభ్రమించిందన్నారు. దమ్మూ, ధైర్యం ఉంటే లోకేష్ పశ్చిమలో పోటీ చేయాలని సవాల్‌విసిరారు. ఈ కార్యక్రమంలో గోదావరి బాబు, వెన్నం రజినీ,కూరకుల నాగ,మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొండ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 44 డివిజన్ లోని కొండ ప్రాంతాల్లో మెట్లు, డ్రెయిన్లు, రిటైనింగ్ వాల్స్ వంటి మౌలిక సదుపాయాల అభివద్ధి పనులు జరుగుతున్నట్లు 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. శనివారం 44 డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్లో నాగేంద్ర స్వామి కొండపైన ఏడు లక్షల రూపాయల వ్యయంతో కొత్త మెట్లు ,డ్రైన్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ రత్నకుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో 44 డివిజన్ అభివద్ధికి కషి చేస్తున్నట్లు వివరించారు. వెల్లంపల్లి నాయకత్వంలో అనేక అభివద్ధి పనులు చేస్తున్నామని ఆమె చెప్పారు. డివిజన్ ప్రజల సంక్షేమం, అభివద్ధి లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని అన్నారు. వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధికి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు విశేషంగా కషి చేస్తున్నారని, ఆయన తోడ్పాటుతో 44వ డివిజన్లో అనేక అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరంకి సత్యనారాయణ, పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - విజయవాడ : నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో విజయవాడ కష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగం పై స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ జీవితంలో రన్ ఔట్ కావద్దు అని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, హెరాయిన్, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కంగిపోవడం జరుగుతుందని అన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : ఆదామా ఇండియా ఆధ్వర్యంలో తిరువూరు విజయవాడ జాతీయ రహదారి పక్కన శ్రీమన్నారాయణ ఎంటర్ప్రైజెస్ ప్రాంగణంలో రూ.ఐదు లక్షల సిఎస్ఆర్ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరో ప్లాన్‌ను తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ శ్రీమన్నారాయణ ఎంటర్ప్రైజెస్ అధినేత ఎస్వీఎస్ పిచ్చయ్యరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్‌ను గ్రామస్తులు రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండా స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ఆదామా ఇండియా వారు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ప్రజాశక్తి- తిరువూరు : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని తిరువూరు డివిజన్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వీనస్ ఫొటో స్టూడియోలో కెమెరా సష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి సీనియర్ ఫొటోగ్రాఫర్లు అమిదిపురం రంగా రావు, మల్లెం గురుబ్రహ్మంలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్లకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజురు చేయాలని, ఫొటోగ్రాఫర్ అసోసి యేషన్‌కు స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు డివిజన్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసి యేషన్ అధ్యక్షులు కాగిత రాము, ఉపాధ్యక్షులు, కుందేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఆర్ మహేష్, సహాయ కార్యదర్శి కె.కొండలరావు, ఎన్.నరసింహారావు, కోశాధికారి సిహెచ్. చిన్ని తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి- నందిగామ : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేస్తున్నామని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ మండలంలోని మునగచర్ల "గడపగడపకు-మన ప్రభుత్వం" నిధులు రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిధులు మంజూరు చేసి అభివద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరభద్రరావు, పాల్గొన్నారు .

బోనస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక పాల శీతలీకరణ కేంద్రంలో కృష్ణా మిల్క్ యూనియన్ వారి 10 శాతం బోనస్‌ను రూ. 71,24,000 రూపాయల చెక్కులను వివిధ పాల సంఘాల అధ్యక్షులకు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తి దారుల పశువులకు మంచి పోషక విలువలు కలిగిన పశు దాణా ను, మేలు జాతి వీర్యం (సేమన్)ను, ఉచిత డి వార్మింగ్ మందులను, అత్యవసర సంచార పశు వైద్య సేవలు అందించడంతోపాటు, క్షీర బంధు, కళ్యాణమస్తు, ప్రతిభ వంటి పథకాలను ప్రవేశ పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలక వర్గ సభ్యురాలు యెర్నేని సీతా దేవి, జిల్లా వర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు, ఫీడ్ కమిటీ సభ్యులు శ్రీ మోతుకూరి వెంకటేశ్వరరావు, పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ పాల్గొన్నారు..

టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి-పెదపారుపూడి : పార్టీ కోసం ప్రాణం ఇస్తానని పెదపారుపూడి గ్రామ టిడిపి వీరాభిమాని నత్త వాణి శనివారం అన్నారు. ఈ సందర్భంగా వాణి శనివారం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి తన తండ్రి గుండె కోటేశ్వరరావు పార్టీలో ఉంటూ పార్టీకి సేవ చేశారని అన్నారు. తన స్వగ్రామం మద్రివాడ, పమిడిముక్కల మండలం అయినప్పటికీ పెదపారుపూడి గ్రామ నివాసి నత్తభూషణ్ కుమార్ తో వివాహం జరిగిందని అన్నారు. అప్పటినుంచి తను కూడా పెదపారుపూడిలో నివాసం ఉంటూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేశానని అన్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును ప్రత్యక్షంగా అమరావతి కేంద్ర పార్టీ కార్యాలయంలో రాజకీయ విషయమై మాట్లాడి చంద్రబాబు రాజకీయ ఆశీస్సులు తీసుకున్నట్లు ఆమె వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి అలాగే పామర్రు నియోజకవర్గంలో వర్ల కుమార్ రాజాను ఎమ్మెల్యేగా గెలిపించడానికి తన శక్తికి మించి కష్టపడతానని అన్నారు.

బాలల హక్కులకు భంగం కలగకుండా చూడాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బాలల హక్కులకు ఎటువంటి భంగం వాటిల్లకుండా పటిష్ట మైన చర్యలు చేపట్టాలని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక సూచించారు. 'జువెనైల్ జస్టిస్ కమిటీ' ఆదేశానుసారం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, శనివారం జిల్లా స్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ కమిటీ' వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం బాలలు నేరాలు చేయకుండా ఏవిధంగా అరికట్టాలి, పునరావాసం మరియు ప్రత్యామ్నాయాలు నిర్బంధానికి పునరావాసం, పునరుద్ధరణ పద్ధతులు, పిల్లల స్నేహపూర్వక విధానాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ ధికార సంస్థ కార్యదర్శి కె ఎం. రామకన్తయ్య , జువెనైల్ జస్టిస్ బోర్డు' ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ ఎన్. రాజశేఖర్, అడిషనల్ డి సి పి వెంకటరత్నం ,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా జడ్జి అరుణసారిక

ఎపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డిఆర్ఓ

ఏర్పాట్లపై సమీక్షిస్తున్న డిఆర్ఓ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 21,22 తేదీలలో ఏపిపిఎస్సి నిర్వహించు ఇంజనీరింగు విభాగాలలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నియామకాల కంప్యూటర్ బేస్డ్ రాత పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ పెనమలూరు మండలము కానూరులోని అయాన్ డిజిటల్ జోన్ మరియు విజయదుర్గా ఐ.టి. సొల్యూషన్స్ పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు 21మధ్యాహ్నం సెషన్ మరియు 22 న ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లయందు పరీక్షలు నిర్వహిస్తా మన్నారు. ప్రతి సెషన్ లో 830 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. అభ్యర్థులను ఉదయం 08.నుండి 09.గం.ల వరకు మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు పరీక్షా కేంద్రాలలో అనుమతి స్తారన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు గుర్తింపు కార్డును కూడా తప్పనిసరిగా తీసుకురావా లన్నారు. ఎటువంటి కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి ంచబడవన్నారు.ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒక డిప్యూటీ తహశీల్దార్ ను లయజన్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎ పి పి ఎస్ సెక్షన్ అధికారులు పి వి.నవజ్యోతి, ఎం. విజయ్ కుమార్, య.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

లోకేష్ సభను జయప్రదం చేయండి : టిడిపి

సభా స్థలం పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో అరాచక పాలన ఎక్కువ అయిపోయింది అని, యువతి, యువకులకు నిరుద్యోగ సమస్య పరిష్కారం అవ్వాలంటే టీడీపీ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు అన్నారు. ఈ నెల 22 వ తేదీన యువగళం పాదయాత్ర గన్నవరం నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ మధ్యాహ్నం 3 గంటలకు జరగనున్న నేపథ్యంలో శనివారం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు స్థలం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ సభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు చిరు మామిళ్ల సూర్యం, మూల్పూరు సాయికల్యాణి, గుండపనేని ఉమప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, బచ్చుల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

యువగళం సభకు వేలాదిగా తరలిరండి

గన్నవరంలో 21న జరిగే యువగళం పాదయాత్రను, 22న జరిగే బహిరంగ సభను విజయ వంతం చేద్దామని అంటూ తెదేపా సీనియర్ నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా తెదేపా అధికారంలోకి వస్తే ఏంచే సామో తెలియజేసేలా లోకేష్ పాదయాత్ర సాగుతుందన్నారు.. 'ఆయుదు రోజుల పర్యటనలో ఉమ్మడి జిల్లా ప్రతిష్ట పెంచేలా కలిసి నడుద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

25న దీక్షను విజయవంతం చేయాలి : మండలి

పోరుబాట పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బుద్ధ ప్రసాద్, నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 25న పులిగడ్డ ఆక్విడెక్టు వద్ద నిర్వహించ తలపెట్టిన సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేద్దామని ఆక్విటెక్ట్ ప్రాధాన్యతను ప్రభుత్వానికి చాటి చెబుదామని టిడిపి సమన్వయ కమిటీ సమావేశంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీ క్షేత్రంలోని పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ 25వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే సామూహిక సత్యాగ్రహం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దివిసీమ రైతు పోరుబాటకు రైతు సోదరులందరూ తరలివచ్చి మన ఊరు మన ప్రాంతాన్ని కాపాడుకుందామని కోరారు. దివిసీమకు జీవనాడి అయిన పులిగడ్డ ఆక్విడెక్ట్ దయా నీ స్థితిలో ఉందని ఆపిడెక్ట్ శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ఏప్రిల్ నెలలోనే మరమ్మతులు పూర్తి చేసామని చెప్పడం ఆ తర్వాత ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పులిగడ్డ వచ్చి ఆక్విడెక్ట్ మరమ్మతుల కోసం రూ 54 లక్షలకు టెండర్ పిలిస్తే కాంట్రాక్టర్ కేవలం రూ నాలుగు లక్షల రూపాయల పనులు మాత్రమే నిర్వహించారని చెప్పారని, అది కూడా పనులను పరిశీలించకుండా చెప్పి కాంట్రాక్టర్ ని స్థానిక ప్రజాప్రతినిధులను వేసుకొచ్చే ప్రయత్నం చేశారని చెప్పారు. అదేవిధంగా పట్టిసీమలో నీరు ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయకుండా రైతులకు వంతుల వారీగా సాగునీటి విడుదల చేయడం పట్ల రైతులు పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుంది అన్నారు. గుండెలు రతనకోడు మేజర్ డ్రైన్ లతోపాటు మైనర్ డ్రైన్ మైనర్ డ్రైన్లను ఆధునికరించి ముంపు బారిన పడకుండా కాపాడాల్సి ఉందన్నారు. అవుట్పాల్ స్లూయిజులను పునర్ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. సముద్రపు కట్ట ఏటి కట్టల పునర్నిర్మాణం కు నిధులు కేటాయించి తీరా గ్రామాలను ప్రకతి వైపరీత్యాలనుండి చాల్సిన బాధ్యత రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్ రామ్, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశీల స్వర్ణలత కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు, నడకుదుటి జనార్ధనరావు, మోర్ల రాంబాబు తుమ్మల చౌదరి బాబు పాల్గొన్నారు

ఆలయాలను దర్శించుకున్న జిఎస్‌టి డిప్యూటీ కమిషనర్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామంలో ప్రముఖ దేవాలయాలైన శ్రీ బాలపార్వతీ సమేత జలధీశ్వరస్వామివారిని, శ్రీ కోట ముత్యాలమ్మ తల్లిని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ తులసీ శంకర్ కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుత జలధీశ్వరస్వామి వారికి దర్శించుకోగా, ఆలయ అర్చకులు చావలి కృష్ణకిషోర్ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, ఘంటసాల పీఏసీఎస్ ఛైర్ పర్సన్ వేమూరి రత్నశేఖర్ తులసి శంకర్ ను దుస్సాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కోట ముత్యాలమ్మ తల్లిని దర్శించుకోగా, ఆలయ ట్రస్టీ వేమూరి ప్రవీణ్ ఆయనను సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

నరసింహరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బందరు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు నడకుదిటి నరసింహ రావు చరిత్ర వున్నంత కాలం బందరు ప్రజలు ఆయన్ని మరచిపోరని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మాజీమంత్రి నరసింహ రావు 72 జయంతి సందర్భంగా మచిలీపట్నం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరసింహారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ సామా న్యమైన కుటుంబంలో జన్మించిన నరసింహారావు అంచెలం చెలుగా ఎదిగి మచిలీపట్నం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి గోపిచంద్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు నాణెం అందజేత

ప్రజాశక్తి కోడూరు : కోడూరు శివారు నరసింహపురం గ్రామం లో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘ అధ్యక్షులు దోనేపూడి శివరాం ప్రసాద్ కుమారుని వివాహం సందర్భంగా శనివారం కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు కళ్యాణమస్తు పథకం ద్వారా గోల్డ్ కాయిన్ అందజేశారు. ఈ సందర్భంగా శివ రాంప్రసాద్ సంఘ సభ్యులుగా పాలు సరఫరా చేసి అర్హత పొంది ఉన్నందున ఈ గోల్డ్ కాయిన్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కృష్ణ మిల్క్ యూనియన్ జిల్లాపాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు గొళ్ల .పూర్ణ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. 25 మంది కి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో పదిమందికి ఆపరేషన్ అవస రమని వైద్యులు గుర్తించారు. వీరికి లైన్స్ క్లబ్ తరపున ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి చలసాని శ్రీధర్ లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని విఎఎల నిరసన

ప్రజాశక్తి-మొవ్వ : సచివాలయాల గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కూచిపూడి లోని మొవ్వ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడి ఏ సూరపనేని శ్యామలకు శనివారం వినతిపత్రం అందజేశారు. మొవ్వ మండలంలోని 16 సచివాలయాల విఏఏలు నల్ల బ్యాడ్జీలు ధరించి హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ..క్రాప్ బుకింగ్ (పంట నమోదు)ను ఎన్నడూ లేని విధంగా 2023వ సంవత్సరం నూతనంగా జియో.. కోఆర్డినేట్స్ అనే కొత్త విధానం ప్రభుత్వం వీఆర్వో, వి ఏ ఏ లు కలిసి పంట నమోదుచేయాలని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రస్తుతంపంట నమోదు కార్యక్రమం జరుగుతున్న తరుణంలో క్షేత్రస్థాయిలో ఈ విధానం అమలులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అలాగే మాగాణి పొలాలలో పంట నమోదు చేసే క్రమంలో సరిగా ఉండని గట్లపై ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అలాగే పొలాల్లో విష జంతువులు అధికంగా ఉంటాయని దీనితో శాస్త్ర స్థాయిలో భయపడుతూ పంట నమోదు కార్యక్రమం చేయాల్సి ఉంటుందని వాపోయారు. పాత విధానాన్ని కొనసాగించడానికి అనుమతినివ్వాలని కోరారు.

ఉప ఎన్నికల్లో వైసిపిదే ఆధిక్యం



వీరులపాడు 8వ వార్డులో గెలుపొందిన ఇడుపులపాటి కటాక్షం

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని పెద మోదుగుపల్లి గ్రామంలో సర్పంచి ఉప ఎన్నికల్లో భాగంగా శనివారం పోలింగ్ నిర్వహించారు. ఈ పోటీల్లో కత్తెరగుర్తుగా కళ్యాణం విజయలక్ష్మి (వైఎస్ఆర్సిపి), మంచం గుర్తునీ నందమూరి మాధవికి టిడిపి ఇచ్చింది. ఈ పోటీల్లో 798 ఓట్లు పోలింగ్ గాక, కత్తెర గుర్తుకు 417, మంచం గుర్తుకు379 వచ్చినవి, అదేవిధంగా నోటకు రెండు ఓట్లు వచ్చినవి, కత్తెర గుర్తుకు 38 ఓట్లు మెజార్టీ వచ్చినవి. వైసీపీ అభ్యర్థి కళ్యాణం విజయలక్ష్మి గెలుపొందింది.

వీరులపాడు : శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బలపరిచిన వ్యక్తిపై వైసిపి బలపరిచిన అభ్యర్థి దివంగత గద్దె కోటేశ్వరరావు తండ్రి గద్దె వెంకటేశ్వరరావు 29 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నందిగామ నియోజకవర్గంలోని వీరులపాడు మండలం దాచవరం గ్రామంలో గ్రామ పంచాయతీ ఉప ఎన్నిక జరిగింది. సర్పంచ్‌గా ఉన్న గద్దె కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించడంతో ఎన్నిక అనివార్యమైంది. దాచవరం గ్రామపంచాయతీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, వైసిపిల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు పోటీ చేశాయగా వైసిపి సర్పంచ్ అభ్యర్థి అయిన గద్దె వెంకటేశ్వర్లు 29 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. టిడిపి అభ్యర్థి తోట రవికుమార్ వైసిపికి గట్టి పోటీ ఇచ్చారు. జనసేన పార్టీ నందిగామ నియోజవర్గ నాయకుడు అయినా వెంకటేశ్వరరావు టాగూరు పోటీ చేసి ప్రధాన అభ్యర్థులు పూర్తిగా ప్రచారం చేసినప్పటికీ పరిమితి పోయారు. వైసీపీ విజయంతో డాక్టర్ మొండితో కరుణ్ కుమార్ వైయస్సార్ చేనులతో ర్యాలీ నిర్వహించి దాచవరం గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వీరులపాడు మండలం జమ్మవరం 8 వ వార్డు సభ్యులు జరిగిన ఎన్నికల్లో 12 ఓట్లతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఇడుపులపాటి కటాక్షం గెలుపొందారు.

నందిగామ : పంచాయతీ ఉప ఎన్నికలకు నందిగామ ఎసిపి జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో నందిగామ రూరల్ సిఐ నాగేంద్ర కుమార్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఎర్పటు చేశారు. మండల ప్రజాపరిషత్ పాఠశాలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ లలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాలకు వస్తున్న ప్రతి ఓటరును పోలీసులు తనిఖీ చేసి పంపించారు. గ్రామంలో 144 సెక్షన్‌ను పోలీసులు అమలు చేశారు. మొత్తం 690 పైచిలుకూ ఓటర్లు ఉన్న ఈ గ్రామంలో వైసిపి సర్పంచి మతిచెందగా ఉప ఎన్నికల నిర్వహించారు.

నున్న 9వ వార్డులో గెలిచిన వెంకటశివ

తిరువూలరులో గెలిచిన 7వ వార్డు సభ్యుడు హరిబాబు

తిరువూరు : గెలిచిన వ్యక్తి ఓటమి, ఓడిన వ్యక్తి గెలిచి నట్లు డెకరేషన్ అందజేసిన అధికారులు వైఖరి తిరువూరు మండలం ఎర్రమూడు పంచాయతీలో చోటు చేసు కుంది. గెలుపు ఓటములను తారు మారు చేసి ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేశారని గ్రామ స్తులు మండి పడుతున్నారు. సేకరించిన వివరాల ప్రకారం గ్రామంలోని 7వ వార్డుకు శనివారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. మొత్తం 134 ఓట్లకు గాను 126 ఓట్లు పోలాయ్యాయి. టిడిపి బలపర్చిన వేము మార్తారావుకు 63, వైసిపి బలపర్చిన చలివేంద్రం హరిబాబుకు 62 ఓట్లు రాగా ఒక ఓటు చెల్లలేదు. దీనితో ఒక ఓటుతో మార్తారావు గెలుపొందారు. కానీ హరిబాబు ఏజెంట్లు రీకౌటింగ్‌కు పట్టు పట్టి మూడుసార్లు లెక్కించినా మార్తారావు ఒక ఓటుతో గెలిచారు. దీనిని జీర్ణించుకోలేని అధికార పార్టీ నాయకుల అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఒక ఓటుతో హరిబాబు గెలిచినట్లు ప్రకటించి డిక్లరేషన్ అతనికి అందజేశారు.

సింగ్‌నగర్ : నున్న తొమ్మిదో వార్డునకు శనివారం జరిగిన ఉప ఎన్నికలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మద్దతుతో పోటీ చేసిన వల్లూరు వెంకట శివ 25 ఓట్ల తేడాతో వైసిపి మద్దతుతో పోటీ చేసిన మాజీ ఎంపిటిసి సభ్యుడు బొమ్మిన శ్రీనివాసరావుపై విజయం సాధించారు. తొమ్మిదో వార్డులో మొత్తం 828 ఓట్లు ఉండగా, 645 ఓట్లు పోలయ్యాయి. అందులో టీడీపీ మద్దతుతో పోటీ చేసిన వల్లూరు వెంకట శివకు 331 ఓట్లు పోలవ్వగా, వైసీపీ మద్దతుదారు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొమ్మిన శ్రీనివాసరావుకు 305 ఓట్లు వచ్చాయి. చెల్లని ఓట్లు ఏడుండగా, నోటాకు ఒక్క ఓటు పోలైంది. దీంతో 25 ఓట్ల తేడాతో టీడీపీ మద్దతుదారు వెంకటశివ గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు ప్రకటించారు.

అంబోజి పుల్లారావు

జగ్గయ్యపేట: మండలంలోని మల్యాపురం పంచాయతీ సర్పంచ్ ఉపఎన్నికల్లో అంభోజి పుల్లారావు (జాన్), అనుమంచిపల్లి నాలుగో వార్డ్ మెంబర్ గా కంది బండ వసంత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గ్రామపంచాయతీ ఎన్నికల అధికా రులు ఏ నరసింహారావు, జి సిద్ధారెడ్డి తెలిపారు. సర్పంచ్ ఉప ఎన్నికల్లో అంబోజి పుల్లారావు, వార్డు మెంబర్ ఎన్నికల్లో ఒక్కరే నామినేషన్ దాఖలు చేయటంతో ఎన్నిక ఏకగ్రీవంగా అయినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు. **(ప్ర.వి)**

ఆకర్షణీయంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పార్క్

సైకిల్ ట్రాక్ ట్రయల్స్‌లో నగర వాసులు

ప్రజాశక్తి - విజయవాడ : నగర ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మరియు ఆరోగ్యకరమైన ఆహ్లాదకరమైన వాతావరణని కల్పించే, విజయవాడ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐ.ఎ.ఎస్, చివరిదశ పనులను అంబేద్కర్ పార్క్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా, పార్క్ ఆవరణలో కొత్తగా నిర్మించిన సైకిల్ ట్రాక్‌పై ట్రయల్ పై నగరపాలక సంస్థ అధికారులు ట్రయిల్ రన్‌ను ప్రారంభించారు.

పార్కులో పనులు పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్

మాట్లాడుతున్న డాక్టర్ సిహెచ్.మురళి

వృద్ధాప్యంలో వ్యక్తిని కుంగదీసే నరాల వ్యాధి 'పార్కిన్‌సన్'

- ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ సిహెచ్.మురళి

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : "వృద్ధాప్యం తొలిదశల్లో వ్యక్తిని కృంగదీసే నరాల వ్యాధి పార్కిన్‌సోనిజం వ్యాధి అని, ముఖ్యంగా పురుషులు ఈ వ్యాధికి గురి అవుతారని, 50-60సంవత్సరాల ప్రాయంలో వచ్చే ఈ ప్రత్యేక నరాల వ్యాధి గురించి అవగాహన అవసరం" అని ప్రముఖ ఫిజీషియన్ డా॥ సి. హెచ్.మురళి అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "పార్కిన్‌సన్స్ వ్యాధి" అంశంపై సవివరంగా ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పార్కిన్‌సన్స్ వ్యాధి దీర్ఘకాల వ్యాధి అని, దీని లక్షణాలు నిదానంగా బయటపడతాయన్నారు. ఈ వ్యాధి వల్ల మనిషి నడకగాని, చేతలుగాని చాలా నిదానం అయిపోతాయన్నారు. నడకలో మార్పు వచ్చేస్తుందన్నారు. ముఖంలో కూడా ఎటువంటి హావభావాలు కనిపించకుండా అవుతాయన్నారు. ఏడ్చినా, నవ్వినా కూడా ముఖంలో ఎటువంటి తేడా కనబడదన్నారు. ఈ వ్యాధి 55-60సంవత్సరాలు దాటినవారిలో వస్తుందని, ఆడవారిలో తక్కువని అన్నారు. లక్ష జనాభాలో 30నుండి 50మందికి ఈ వ్యాధి కలుగుతుందన్నారు. వ్యాధి కలగడానికి స్పష్టమైన కారణం తెలియదని, వంశపారంపర్యంగా గాని, కొన్ని రకాల మందులు వాడటంవల్లగాని వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవల డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ చికిత్స విధానం కూడా వచ్చిందని, వ్యాధి తొలిదశలో ఇది చేసినట్లయితే మంచి ఫలితాలు కలుగుతాయన్నారు. ఫిజియోథెరపీ కూడా కొంత తోడ్పడుతుందన్నారు.

ఆలయ పాలకమండలి సమావేశం

పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ దేవస్థానంలో చైర్మన్ ఛాంబర్‌లో శనివారం ఆలయ డిప్యూటీ కలెక్టర్ కె.రమేష్ నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ అభివద్ధికి సంబంధించిన పలు అంశాలపై, భక్తులకు వసతులు కల్పించడం, ఇతర అంశాలపై ధర్మకర్తలి మండలి చర్చించి ప్రస్తుతం అవసరమైన పలు కార్యక్రమాలు చేపట్టేందుకు పాలకమండలి ఆమోదించడం జరిగిందని చైర్మన్ చెన్న కేశవ రావు తెలిపారు. ఆలయ ఉత్తర భాగాన యాత్రికుల విశ్రాంతి మందిర నిర్మాణానికి హైదరాబాద్ ఎల్‌బినగర్‌కు చెందిన చిన్నం యగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు నరేష్ వారి సొంత ఖర్చులతో పూర్తిగా నిర్మాణం చేసేందుకు ముందుకు వచ్చారని, అంగీకార పత్రం ఆమోగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ ఈఈ వైకుంఠరావు ఎఈ రాజు,ఎఇవో ఉమాపతి, అధికారులు, ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో మహాసభకు ముమ్మర ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 21,22 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ 21వ రాష్ట్ర మహా సభలకు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని రాష్ట్ర నలుమూలల నుండి వేలాధిగా ఉద్యోగులు తరలిరానున్నట్లు ఎపిఎన్‌జివో అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు కోరారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, కె. శివరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21,22తేదిలో రెండు రోజుల పాటు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలను ఘనంగా నిర్వహించనున్నామన్నారు.

మీడియా మిత్రులకు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాల సందర్భంగా శనివారం ఏలూరు రోడ్డు చుట్టగుంట సెంటర్ నుండి ఎస్ఆర్ఆర్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ...అనంతరం బహిరంగ సభ జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఎల్‌సి కె.యస్.లక్ష్మణ్ రావు గారు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం హాజరవుతారన్నారు.

బోట్ల ప్రదర్శనతో స్వాగతం...

మహిళలను పలకరిస్తున్న నారా లోకేష్

లోకేష్‌కు స్వాగతం పలుకుతూ...

యువగళం పాదయాత్ర స్వాగత దృశ్యాలు

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న యేదుపాటి రామయ్య, తదితరులు

లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు...

లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న బుద్దా, నాగుల్‌మీరా

ఓట్ల తొలగింపులో తప్పులు చేస్తే కఠిన చర్యలు

- బిఎల్ఒలకు కలెక్టర్ పి.రాజాబాబు హెచ్చరిక

ప్రజాశక్తి-గన్నవరం : సరైన ఆధారాలు లేకుండా ఓట్లను తొలగిస్తే మీ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు బిఎల్ఓలను హెచ్చరించారు. శనివారం గన్నవరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన నియోజకవర్గంలోని బిఎల్ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓట్ల నమోదులు, చేర్పులు, మార్పుల విషయంలో ప్రతి బిఎల్ఓ ఒక రికార్డు పెట్టుకోవా లన్నారు. ముఖ్యంగా ఓట్ల తొలగింపు వ్యవహారంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, ఓటు తొలగించేటప్పుడు ఖచ్చితమైన ఆధారాలను రికార్డు చేసుకుని, సంబంధిత వ్యక్తులతో పాటు చుట్టుపక్కల వారి వద్ద నుంచి సంతకాలు తీసుకుని అప్పుడు తొలగించాలని చెప్పారు. ముఖ్యంగా చనిపోయిన వారి పేర్లు, ఒకటికి రెండుసార్లు వచ్చిన పేర్లు, ఇతర ప్రాంతాలకు వలస పోయిన వ్యక్తుల ఓట్లు మాత్రమే తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. దానికి సంబంధించిన ఆధారాలను ఒక పుస్తకంలో బైండింగ్ చేసి పెట్టుకోవాలన్నారు. ఈ విషయంలో గన్నవరంలో ని బిఎల్వోలు మాత్రమే సక్రమంగా వ్యవహరించారని, మిగతా వారి దగ్గర ఆధారాలు లేకుండా ఉన్న పరిస్థితి కనిపించిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒళ్ళు దగ్గర పెట్టుకుని చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తర్వాత జరిగే పరిణామాలకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలో 20 నుంచి 25 సమస్యలు మాత్రమే వస్తాయని, వాటిని జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు. ఇంకా రెండు రోజుల వ్యవధి మాత్రమే ఉందని అందరూ తమ రికార్డులను తప్పులు లేకుండా సరిచేసుకుని బైండింగ్ తో అధికారులకు సమర్పించాలన్నారు. తొలగించిన ఓట్ల వివరాలను పోస్టల్ ద్వారా సంబంధిత వ్యక్తులకు పంపించాలన్నారు. ఓట్ల తొలగింపులో రాజకీయ వ్యక్తుల ప్రమేయం లేకుండా చూసుకోవా లన్నారు. బిఎల్వోలు మీకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చాలని చెప్పారు. ఓట్ల చేర్పులు, తొలగింపుల విషయంలో ఎలక్షన్ కమిషన్ చాలా సీరియస్ గా తీసుకుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వివాదాల జోలికి పోకుండా పనిచేయాలని సూచించారు. మండల స్థాయి అధికారులు పర్యవేక్షిం చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ, తహసి ల్దారులు పాల్గొన్నారు. తొలుత రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. సగంలో ఆగిపోయిన రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణ సముదాయాలను ఆయన చూశారు. అనంతరం ఉంగుటూరు మండలంలో పోలింగ్ కేంద్రం 258, విజయవాడ రూరల్లో పోలింగ్ కేంద్రం 64, బాపులపాడు మండలం పోలింగ్ కేంద్రం 176 కు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. అవన్నీ కూడా పద్ధతి ప్రకారం సరిగా నిర్వహించకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులు సరిగా నిర్వహించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రికార్డులు పక్కాగా పరిశీలించి సంతకాలు చేయాలని సరైన పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ గన్నవరం ఈఆర్వో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చంద్రలీలకు సూచించారు. ఇకనైనా జాగ్రత్తపడి మూడు రోజుల్లోగా సరైన పద్ధతులు పాటించాలన్నారు. తొలగించిన ఓటర్లకు 15 రోజుల సమయం ఇవ్వాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే వారి నుండి స్వీకరించాలని మరొకసారి పరిశీలించాలని సూచించారు. ఈ పర్యటనలో ముడా సెక్రెటరీ తొల గింపుల ప్రత్యేక అధికారి సరళావతి, గన్నవరం తహసిల్దార్ నరసింహారావు, విజయవాడ రూరల్ డిటి

మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

తక్షణ చికిత్సే ప్రథమ చికత్స

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఏదైన ప్రమాదం, అనుకోకుండా అనారోగ్యమునకు గురైన వ్యక్తికి అంబులెన్స్ చేరుకునే లోపు తక్షణ చికిత్సయే ప్రథమ చికత్స అని డాక్టర్ తోట వీరేంద్రనాథ్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కష్ణాజిల్లా శాఖ అధ్వర్యంలో రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టిషనర్స్ (ఆర్ఎంపి) 30 మందికి స్థానిక రెడ్ క్రాస్ బిల్డింగులో మూడు రోజుల పాటు సీనియర్ ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ (ఎస్పిఎఫ్ఎ) శిక్షణ తరగతులు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ వంగర శేషగిరి రావు, కోఆర్డినేటర్ సాయి అరుణ్ ప్రథమ చికిత్స ఆవిర్భావం, చికిత్సకునికి ఉండవలసిన లక్షణాలు, పాటించవలసిన సూత్రాలు, ప్రధాన ఆశయాలు, మనిషి శరీర నిర్మాణం, నరాల వ్యవస్థ, గుండె పనితీరు, ఊపిరి ఆగిపోయే సందర్భాలలో స్పందించాల్సిన తీరుపై శిక్షణ ఇచ్చారు. శిక్షణా తరగతులు జరుగు తీరును ఐఆర్ సిఎస్ చైర్మన్ టి ఎస్ ఎస్ బాలాజీ, ట్రెజరర్ కొండపల్లి బాలాజీ, కార్యదర్శి బి శంకర్ నాథ్ పరిశీలించారు. డాక్టర్ వీరేంద్రనాథ్ మాట్లాడుతూ అగ్ని, రోడ్డు ప్రమాదాలు, నీటిలో మునగటం, కరెంట్ షాక్ వంటి సందర్భాల్లో డేంజర్, రెస్పాన్స్, ఎయిర్ వే, బ్రీతింగ్, కాల్ ఫర్ ఎమర్జెన్సీ (డిఆర్ఏబిసి)తో పాటు బాదితునికి నాడి ఉండి శ్వాస లేని పక్షంలో కార్డియో పల్మనరి రిసస్సిటేషన్ (సిపీఆర్) చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ వంగర శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం, పశుపోషణ రెండూ ముఖ్యమే

- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-ఘంటసాల : రైతుకు వ్యవసాయం, పశుపోషణ రెండు ముఖ్యమేనని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. మండల పరిధిలోని చినకళ్లేపల్లి గ్రామంలో 4.50 లక్షలతో నూతనంగా నిర్మించిన పాల ఉత్పత్తి దారుల సహకార సంఘ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. సంఘ అధ్య క్షులు గుత్తికొండ వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ చలసాని ఆంజనే యులు మాట్లాడుతూ పశుపోషకులకు కష్ణా మిల్క్ యూనియన్ భరోసా కల్పిస్తుందన్నారు. పశుపోషకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు క్షీరబంధు, కళ్యాణ మస్తు, ప్రతిభా, ఏసిటి, గోపాలరక్ష, బోనస్ లు, ఆరోగ్య కష్ణ, ఇన్సూరెన్స్ తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతన భనవ నిర్మాణానికి కష్ణా మిల్క్ యూనియన్ రూ.50 వేలు, సంఘ నిధుల నుంచి రూ.65 వేలు సహకారం అందించగా, దాతల సహకారం రూ.3.35 లక్షలు దాతల సహకారంతో సర్వాంగ సుందరంగా భవనం నిర్మించటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పశు పోషకులకు బోనస్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకట రమణ, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గోళ్ల పూర్ణ మల్లిఖార్జునరావు, టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచ్లు గుత్తికొండ రామారావు (రాము), ముప్పనేని రవిప్రసాద్, పామర్రు పాలశీతలీకరణ మేనేజర్ చిట్టూరి దామోదర కష్ణ గోపినాథ్, సూపర్వైజర్ తమ్మన సురేష్, తాడేపల్లి, ఘంటసాల, చిట్టూర్పు, దేవరకోట, వక్కలగడ్డ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు సూరపనేని హనుమంతరావు, గొర్రెపాటి సురేష్, దాసరి చిన్న బసవ వెంకటసుబ్బయ్య, ప్రభు, వేమూరి రత్నగిరిరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. స్థానిక పార్కు వద్ద మొక్కలు నాటారు.

పాల ఉత్పత్తి దారుల సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న చలసాని

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతాబాయి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గర్భవతులు ప్రతి ఒక్కరిని నమోదు చేసుకుని, వారికి అవసరమైన వైద్య పరీక్షలు స్కానింగ్ పరీక్షలు చేయించుకునే విధంగా పర్యవేక్షిస్తున్నట్లు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి గీతాబాయి అన్నారు. శనివారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లాస్థాయి పిసి పి ఎన్ డి టి కమిటీ సమావేశం డియం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ కేంద్రాల కొత్త రిజిస్ట్రేషన్లు కోసం 3 దరఖాస్తులు, రెన్యువల్స్ 4 దరఖాస్తులు, మోడిఫికేషన్స్ 2 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించి, కమిటీ ఆమోదం కోసం సమర్పించినట్లు, కమిటీ ఆమోదించిందని డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు తమ నోటీసుకు రాలేదని, స్కానింగ్ కేంద్రాలను తరచూ ఫిజికల్ వెరిఫికేషన్ చేస్తున్నట్లు, నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాలు ఎఫ్ ఫారంలో నియమిత కాల నివేదికలు సమర్పించేలా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో స్త్రీల లింగ నిష్పత్తి 947 గా ఉందని, ఇది రాష్ట్ర సరాసరి కంటే మెరుగ్గా ఉందన్నారు. జిల్లాలో ముఖ్యంగా నాగాయలంక, అవనిగడ్డ మండలాల్లో ఆడపిల్లల శాతం కాస్త తక్కువగా ఉందని అన్నారు. ఆడపిల్లల నిష్పత్తి పెంపు చేయుటకు గాను ప్రతి డెలివరీని ట్రాక్ చేస్తున్నట్లు తెలిపారు. గర్భవతులు స్కానింగ్ పరీక్షలు ఎక్కడ చేయించారో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వివరాలు సేకరించి రిపోర్ట్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి వెంకట్రావు, గైనకాలజిస్ట్ డాక్టర్ లీల ప్రియదర్శిని, పీడియాట్రీషియన్ డాక్టర్ శంకర్, డిపిఎంఓ సుదర్శన బాబు, కమిటీలో ఎన్జీవో సభ్యులు కే. సుశీల, ఎం. ధర్మతేజ, పి. వెంకటేశ్వరమ్మ, లీగల్ కన్సల్టెంట్ పి మస్తానమ్మ, డెమో రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ గీతాబాయి

సబ్ కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

ప్రజాశక్తి-అవనిగడ్డ : జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జ్ ఎస్ అరుణ అవనిగడ్డ సబ్ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె తొలుత అవనిగడ్డలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు జడ్జికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సబ్ కోర్టును సందర్శించగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ విజయ కళ్యాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన కా రఘురాం ప్రసాద్, కార్యదర్శి తిమ్మన సుబ్బారావు ఉపాధ్యక్షులు రాయపూడి వేణుగోపాలరావు, సీనియర్ న్యాయవాదులు అందే శ్రీరామ కష్ణమూర్తి, లోక్ అదాలత్ సభ్యులు ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ క్రీడాకారుల రూపకల్పనకు కృషి

ప్రజాశక్తి-గన్నవరం : కష్ణా జిల్లా ఫుడ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ క్రీడాకారుల రూప కల్పన కొరకు పనిచేస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్షులు జి .అనీల్ కుమార్, కార్యదర్శి సురేష్ తెలిపారు. గన్నవరం లో జరుగుతున్న ఫుడ్ బాల్ ఎంపికలు, శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వచ్చిన సందర్భంగా వారు మాట్లాడారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రదానో పాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవానికి 2వేల రూపాయల విలువ గల రెండు ఫుడ్ బాల్స్ ఫుడ్ బాల్ సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, ఫుడ్ బాల్ కోచ్ జనంజన రాజు తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో ఇంటింటికి మంచి నీటిని అందించే పైపులైన్ పనులను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. గ్రామంలో జల జీవన మిషన్(జే జే యం) పథకంలో భాగంగా రూ 10.65 లక్షలతో ఇంటింటికి కుళాయిల ద్వారా మంచినీళ్లు అందించే పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడం అనేది వైసిపి ప్రభుత్వం లక్ష్యమని, ఆరోగ్యకరమైన తాగు నీటిని అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కర్తవ్యాన్ని నిర్వహించడంతోపాటు ప్రజల దాహార్తిని కూడా తీర్చే పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వ రరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు

విద్యార్థులకు డ్రై ఫ్రూట్స్ అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం ,పురిటీగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొండూరు సురేష్ కుమార్ వివిధ రకాల డ్రై ఫ్రూట్స్ ను శనివారం అందజేశారు. సురేష్ కుమార్ తన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం విద్యార్థులకు సమకూర్చిన బాదంపప్పు, ఖర్జూరం,ఇతర వివిధ రకాల డ్రైఫ్రూట్స్ ను ట్రస్ట్ ప్రతినిధి దేవరపల్లి సురేష్ ద్వారా విద్యార్థుల కు అంద చేశారు. సందర్భంగా కొండూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ,ఆటల్లో రాణించాలంటే బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలన్నారు .డ్రై ఫ్రూట్స్ వల్ల విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి,వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల తో పాటు కండరాలు, ఎముకలు. ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బి. నాగలక్ష్మి,జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యువగళం పేరుతో ఇష్టారాజ్యం : మేయర్ భాగ్యలక్ష్మీ

ప్రజాశక్తి - విజయవాడ : ఈసారి స్వచ్ఛ సర్వేక్షణ్-23లో ర్యాంక్ దిగజారిందంటే దానికి టిడిపియే బాధ్యత వహించాల్సి వస్తుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విఎంసిలోని తన చాంబర్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్-23 మెరుగైన ర్యాంక్ సాధనకు పలు రకాల కార్యక్రమాల ద్వారా నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా చేస్తున్న క్రమంలో యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్లెక్సీలతో పాటు టిడిపి నాయకుల బ్యానర్లు, హెూర్డింగ్‌లను ఇష్టారాజ్యంగా ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నట్లు మేయర్ పేర్కొన్నారు.

ఒక్క క్లిక్.. ఎన్నో భావాలకు ప్రతిరూపం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : పాత్రికేయ రంగంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ఫోటోలు లేని న్యూస్ పేపర్ వెలుగు ఇవ్వని దివిటీ లాంటిదని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శనివారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఫోటో జర్నలిస్టులను ఘనంగా సత్కారించారు. ఈకార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు.సురేంద్రనాద్, డిపిఆర్‌వో ఎస్.వి. మోహన్‌రావు, పబ్లిసిటీ అసిస్టెంట్ వి.వి ప్రసాద్, సీనియర్ ఫోటో జర్నలిస్టులు సిహెచ్ విజయభాస్కర్, వైడి ఆనంద్, రూబెన్ బెసాలియల్, సిహెచ్.నారాయణరావు, టివి.రమణ, ఎ.రామచంద్రరావు, కెవిఎస్‌గిరి, దుర్గాప్రసాద్, జివి నారాయణ, సిహెచ్‌వి మస్తాన్, వివిధ దినపత్రికలకు చెందిన ఫోటోజర్నలిస్టులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

సెల్ఫీలకే ప్రాధాన్యత

ప్రజా సమస్యలకు తక్కువ సమయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ విజయవాడ, వన్‌టౌన్ : యువగళం పాదయాత్ర శనివారం రాత్రి 8.30 గంటలకు మొగల్‌రాజపురం వద్ద విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ప్రవేశించింది. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్ర సందర్భంగా స్థానికులతో కరచాలనం చేయడంతో పాటు ఎక్కువగా సెల్ఫీ దిగడానికి ప్రాధాన్యత ఇచ్చారు. యువత, మహిళల కూడా తమ ఫోన్లను చేత పట్టుకుని పాదయాత్ర ప్రాంతాలలో వేచి ఉండటం కనిపించింది. విజయవాడ తూర్పు నియోజకవర్గంకు సంబంధించి మొగల్‌రాజపురం మెట్రో వద్ద నుండి రెడ్ సర్కిల్ మీదుగా శిఖామణి సెంటర్, వాటర్ ట్యాంకు రోడ్డు నుండి ఎం.జి.రోడ్డు మీదుగా బృందావన్ కాలనీలోని వజ్ర గ్రౌండ్ వరకు జరిగింది. రాత్రి 8.30 గంటలకు యువగళం పాదయాత్ర తూర్పు నియోజకవర్గంలోని ప్రవేశించగా రాత్రి 10.15 గంటలకు వజ్ర గ్రౌండ్‌కు చేరుకోవడంతో పాదయాత్ర ముగిసింది. పాదయాత్రలో బాగంగా స్థానిక యువతతో చేతులు ఊపుతూ, కరచాలనం చేస్తూ లోకేష్ ముందుకు సాగారు. అయితే స్థానిక మహిళలు, యువత కొంత మంది ఏదోచెప్పబోతుండగా సెక్యూరిటీ సిబ్బంది వెనక్కి నెట్టివేయడం కనిపించింది. కొంత మంది వద్దకు లోకేష్ స్వయంగా వెళ్లి సెల్ఫీ దిగడం కనిపించింది. అయితే పాదయాత్రలో స్థానికులతో ఎక్కువగా సెల్ఫీలకే ప్రాధాన్యత ఇచ్చారు. తప్ప స్థానిక సమస్యలను వినేందుకు ఎక్కువ సమయం కేటాయించలేదని పలువురు మహిళలు అనడం కనిపించింది. వాటర్ ట్యాంకు రోడ్డు నుండి ఎం.జి.రోడ్డు చేరుకునే సందర్భంగా స్థానికులు , మహిళలు పెద్ద సంఖ్యలో నారా లోకేష్‌కు స్వాగతం చెపుతూ గజమాలతో సత్కారం చేశారు. ఎం.జి.రోడ్డులో స్థానికులు ఎక్కువగా నారా లోకేష్ కేసం డివైడర్‌పై వేచి ఉండటం కనిపించింది. నారా లోకేష్ వెంట విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామమోహన్, మాజీ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలతో సమావేశం

యువగళం పాదయాత్రలో భాగంగా తూర్పు నియోజకవర్గం బృందావన్ కాలనీలో బస చేసిన నారా లోకేష్ ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ రంగ ప్రముఖులతో సమావేశమవనున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ రంగ ప్రముఖులతో సమావేశమవనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు బృందావన్ కాలనీ నుండి పాదయాత్ర ప్రారంభమై డివి మానర్ మీదుగా పిన్నమనేని పాలి క్లినిక్‌ర రోడ్డు, నిర్మాలా కాన్వెంట్ రోడ్డు నుండి పటమటలోకి ప్రవేశిస్తుంది. హైస్కూల్ రోడ్డు, ఆటోనగర్ మీదుగా సనత్ నగర్ వద్ద పెనమలూరు నియోజకవర్గంకు చేరుకుంటుందని నిర్వాహకులు ప్రకటించారు.

మున్నేరు ఆయకట్టు రైతుల దుస్థితి

వీక్షణం

మున్నేరు ఆనకట్టకు పడిన గండ్లకు ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేపట్టాలని మున్నేరు ఆయకట్టు రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న డిమాండ్ న్యాయమైనంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఉధృతంగా వచ్చిన వరదలకు వత్సవాయి మండలం పోలంపల్లి వద్ద రాజీవ్ మున్నేరు చెక్ డ్యామ్ దెబ్బతిన్నది. వరుసగా మూడు గండ్లు పడ్డాయి. ఇవి 20 అడుగుల మేర ఉన్నాయి. బ్రిటిష్ వారు కట్టిన గోడ 4 అడుగులు సుమారు 15 మీటర్ల పొడవునా వరదలకు కొట్టుకుపోయింది. ఈ ఆనకట్టకు గండ్లు పడటంతో నీరంతా వధాగా కిందకు పోతోంది. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన మున్నేరు ఆనకట్ట ఇప్పటికే శిథిలావస్థకు చేరుకుంది. వర్షాల కారణంగా పాత ఆనకట్టపై కూడా 20 మీటర్లకుపైగా కాంక్రీటు దెబ్బతిన్నది. మున్నేరు ఆయకట్టు కింద వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని సుమారుగా 20 గ్రామాల్లో 26 వేల ఎకరాల వరకు సాగవుతున్నాయి. ఈ ఆయకట్టు పరిధిలో రైతులు మిర్చి, వరి, పత్తి పంటలు సాగుచేసేందుకు 2.5 టిఎంసిల సాగు నీరు అవసరమవుతుంది. నిరంతరం వచ్చే ఏడాది ఏప్రిల్ 15 వరకు సాగు నీరందించినప్పుడే పంటలు పండుతాయి. ఈ నేపథ్యంలో వర్షాలు, వరదల కారణంగా ఆనకట్టకు పడిన పడిన గండ్లకు మరమ్మతులు నిర్వహించకపోతే ఆయకట్టు పరిధిలో సాగు ప్రశ్నార్థకంగా మారుతుంది. ఆనకట్ట మరమ్మతులకు రూ.2 కోట్ల వరకు అవసరమవుతాయని అంచనా. కానీ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు అంచనాలు రూపొందించకుండా, ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ఆనకట్టకు మరమ్మతులు చేయాలి. అప్పుడే పంటలకు సాగు నీరందుతుంది. తద్వారా ఆయకట్టు రైతులకు భరోసా కల్పించినట్లవుతుంది. రైతులు తమ తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు రాజకీయాలకు అతీతంగా పోరాడాల్సిన అవసరం ఉంది. ఉద్యమాలను ఉధృతం చేయాల్సి ఉంది. అప్పుడే ప్రభుత్వంలో కదలిక వస్తుంది.

- డెస్క్

యువగళ పాదయాత్రలో కనిపించని ఎంపి కేశినేని

ప్రజాశక్తి - వన్‌టౌన్, విజయవాడ, అర్బన్ : నగరంలో శనివారం జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో విజయవాడ ఎంపి కేశినేని నాని కనిపించలేదు. పార్టీ అధిష్టానం దూరం పెట్టిందా లేక ఆయన దూరంగా ఉంటున్నారా అనేది ప్రశ్నగా ఉంది. కొన్ని నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్న తరుణంలో కేశినేని బ్రదర్స్‌లో ఎవరికీ ప్రాధాన్యత లభించనుందో వేచి చూడాల్సిందే.

వినతిపత్రాల సమర్పణ

వన్‌టౌన్ వినాయకుని గుడి వద్ద టిడిపి యువనేత నారా లోకేష్‌ను శ్రీ వాసవీ ఫౌండేషన్‌కు చెందిన ఆర్య వైశ్య ప్రముఖులు వక్కలగడ్డ భాస్కరరావు, డూండీ రాకేష్, నూకల నాగేశ్వరరావు, వివికె నరసింహారావు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వైశ్య కార్పొరేషన్ పునరుద్ధరణ, వైశ్యుల దామాషా ప్రకారం నిధులు కేటాయింపు చేయాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గం టిడిపి సీటును ఆర్యవైశ్యులకు కేటాయించాలని కోరారు. 40వ డివిజన్ టిడిపి అధ్యక్షులు చినసుబ్బయ్య, 42వ డివిజన్ యేదుపాటి వెంకటరమణి, 44వ డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం తెలుగుతమ్ముళ్లు పెద్దయెత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య తదితరులు లోకేష్‌కు పూలమాలను వేసి స్వాగతం పలికారు.

మొదటిపేజీ తరువాయి

శ్రేణుల ఉత్సాహం నడుమ సందడిగా లోకేష్ పాదయాత్ర

మార్కెట్, లోబ్రిడ్జి, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పోలీసు కంట్రోల్ రూమ్, ఏలూరు రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు మీదుగా ఎంజి రోడ్డులోకి ప్రవేశించింది. అనంతరం ఎంజి రోడ్డులో యాత్ర సాగింది. రాత్రి 9.30 గంటల సమయంలో పాదయాత్ర ముగిసింది. నగరంలోని ఎ కన్వెన్‌సెంటర్ వద్ద సమీపంలో లోకేష్ బస చేశారు. పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద సెంట్రల్ నియోజకవర్గంలోకి సాయంత్రం 6 గంటల సమయంలో పాదయాత్ర ప్రవేశించి రాత్రి 9 గంటలకు ముగిసింది. పోలీసు కంట్రోల్ నుంచి ఏలూరు రోడ్డులో చుట్టుగుంట సెంటర్ వరకు, అక్కడ నుంచి మెట్రో మార్ట్ సెంటర్ వరకు పాదయాత్ర సాగింది. పోలీసు కంట్రోల్ రూమ్ నుంచి పాత బస్టాండ్ సెంటర్, స్వర్ణప్యాలెస్, బీసెంట్ రోడ్డు, విజయా టాకీస్ సెంటర్, కొత్త వంతెన సెంటర్, సీతారామ్‌పురం జంక్షన్, చుట్టుగుంట సెంటర్, విశాలాంధ్ర రోడ్డు, మెట్రో మార్ట్ సెంటర్ వరకు సాగింది. అక్కడ నుంచి తూర్పునియోజకవర్గంలోకి ప్రవేశించింది. తొలి నుంచి చివరి వరకు దారిపొడవున ఐదు వేల మంది వరకు జనం ఉండవచ్చునని పోలీసు వర్గాల నుంచి అందిన సమాచారం. ఆది నుంచి చివరి వరకు ఒక వైపున డివైడర్, మరొక వైపున పుట్‌పాత్ మీద నిలబడి లోకేష్‌కు జనం స్వాగతం పలికారు. నియోజకవర్గంలోకి ప్రవేశించే పోలీసు కంట్రోల్ రూమ్ సెంటర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఆయన కుమారుడి పేరుతో తయారు చేసిన గజమాలను పెద్ద క్రేన్ సాయంతో లోకేష్ మెడలో వేసి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పాతబస్టాండ్ సెంటర్‌లో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో నారాలోకేష్‌కు గజమాల వేసి కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. సీతారామ్‌పురం జంక్షన్ ఏరియాలో యాదవ సంఘం నాయకులు, అలాగే చుట్టుగుంట సెంటర్‌లో టిఎన్‌ఎస్‌ఎఫ్, మెట్రో మార్ట్ సెంటర్‌లో ఆ ఏరియాలోని టిడిపి యూత్ నారాలోకేష్‌కు గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో ఎక్కువుగా యూత్ పాల్గొనడం కనిపించింది. దారిపొడవున నారాలోకేష్ జిందాబాద్, టిడిపి వర్ధిల్లాలంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. లోకేష్ వెంట పార్టీ ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), నియోజకవర్గం ఇన్‌చార్జి, పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, అలాగే మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, గుడివాడ్ నియోజకవర్గం ఇన్‌చార్జి రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాబూరాజేంద్రప్రసాద్, పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మారెడ్డి పట్టాభి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నె వెంకటనారాయణప్రసాద్ (అన్న), విఎంసిలోని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి, సీనియర్ నాయకులు, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు నడిచారు. ఈ పాదయాత్రలో విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) జాడే కనిపించలేదు. అయితే ఆయన అనుచరులు అనుకున్న పలువురు సీనియర్ నాయకులు మాత్రం పాదయాత్రలో పాల్గొనడం గమనార్హం. అయితే రోడ్డు పొడవున సీనియర్ నాయకులు చిన్నితో కలిసి బొండా ఉమాతో ఏర్పాటు చేసి ఉన్న ప్లెక్సీలు మాత్రమే దర్శనమిచ్చాయి. బందర్ రోడ్డులోని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) తన ఎంపి కార్యాలయం ఎదురుగా నారాలోకేష్‌కు స్వాగతం చెప్తూ ఆయన అభిమానులు రౌండ్‌గా ఏర్పాటు చేసిన పెద్దపాటి హోర్డింగ్‌లోని ఎంపి బొమ్మ ఉన్న చోట చించివేయడం గమనార్హం. పాదయాత్ర పొడవున ఆయా సమస్యలపై పలువురు లోకేష్‌కు వినతిపత్రాలు అందజేశారు. పాదయాత్ర దారిపొడవున రోడ్డుకిరువైపుల చేతులెత్తి నమస్కరించడం, అభివాదం చేస్తూ లోకేష్ తన పాదయాత్రను కొనసాగించారు. నియోజకవర్గంలోని సింగ్‌నగర్, ఇతర ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు. దారి పొడవున స్వాగతాలు చెప్పారు. కాబోయే సిఎం లోకేష్ అంటూ అక్కడక్కడ యూత్ నినాదాలు చేయడం వినిపించింది. అలాగే జై బాలయ్య అనే నినాదాలు కూడా చేశారు. అయితే ఏదో ఒక సెంటర్‌లో లోకేష్ మాట్లాడతారని అనుకున్న ప్రజలకు నియోజకవర్గం పరిధిలో ఎక్కడా కూడా మాట్లాడకుండానే వెళ్లిపోవడం ఒకింత పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం కల్గించిందని అక్కడక్కడ వినిపించింది.

పంచాయతీ ఉప ఎన్నికల్లో వైసిపిదే ఆధిక్యం

ఆరుగురు వైసిపికి, ముగ్గురు వైసిపికి చెందిన వారు ఉన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు సర్పంచ్, రెండు వార్డుల్లో వైసిపి విజయం ఒక వార్డులో టిడిపి గెలుపు

వత్సవాయి మండలం పెదమోదుగపల్లి సర్పంచ్‌గా కళ్యాణం విజయలక్ష్మి (వైసిపి), వీరులపాడు మండలం దాచవరం సర్పంచ్‌గా గద్దె వెంకటేశ్వర్లు (వైసిపి) గెలుపొందారు. అలాగే తిరువూరు మండలం ఎర్రమాడు 7వ వార్డు సభ్యుడిగా చలివేంద్రం హరిబాబు (వైసిపి), వీరులపాడు మండలం జమ్మవరం 8వ వార్డు సభ్యుడిగా ఇరుకులపాటి కటాక్షం (వైసిపి), విజయవాడ రూరల్ మండలం నున్న 9వ వార్డు సభ్యుడిగా వల్లూరు వెంకట శివ (టిడిపి) విజయం సాధించారు.

వైసిపి సర్పంచ్ ఏకగ్రీవం, 9 వార్డుల్లో ఆరు వైసిపికి, మూడు టిడిపికి

ఎన్టీఆర్ జిల్లాలో 3 గ్రామ పంచాయతీలు, 12 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటిలో జగ్గయ్యపేట మండలం మల్కాపురం సర్పంచ్‌గా అంబోజి పుల్లారావు (వైసిపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే చందర్లపాడు మండలం పొక్కునూరు 5వ వార్డుకు జెట్టి నాగలక్ష్మి (వైసిపి), జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి 4వ వార్డుకు కందిబండ వసంత (వైసిపి), కంచికచర్ల మండలం కొత్తపేట 7వ వార్డుకు ముప్పాళ్ల గోపిక (వైసిపి), నందిగామ మండలం తొర్రగుడిపాడు 8వ వార్డుకు మోర్ల కల్పన (టిడిపి), పెనుగంచిప్రోలు మండలం లింగగూడెం 2వ వార్డుకు కొదమల పిచ్చమ్మ (వైసిపి), పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు 6వ వార్డుకు పిడమర్తి తులశమ్మ (టిడిపి), తిరువూరు మండలం వామకుంట్ల 8వ వార్డుకు పున్నం గోపికృష్ణ (టిడిపి), వత్సవాయి మండలం సింగవరం 6వ వార్డుకు చిందు వరలక్ష్మి (వైసిపి), వీరులపాడు మండలం దొడ్డదేవరపాడు 6వ వార్డుకు అద్దంకి బేబి (వైసిపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కృష్ణాజిల్లాలో...

కృష్ణాజిల్లాలో ఒక సర్పంచ్, ఎనిమిది వార్డులకు ఎన్నికలు జరిగాయి. పెడన మండలం కొంగంచర్ల సర్పంచ్‌గా లోయ ఊహ (వైసిపి) గెలుపొందారు. చెరో నాలుగు వార్డుల్లో వైసిపి, టిడిపి బలపరచిన అభ్యర్థులు గెలుపొందారు. మంత్రి జోగి రమేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న పెడన నియోజకవర్గంలో కొంగచర్ల సర్పంచ్, బంటుమిల్లి నాలుగో వార్డు స్థానాలను వైసిపి బలపరిచిన అభ్యర్థులు గెలుచుకున్నారు. పెడన మండలం కాకర్లమూడి నాలుగోవార్డు, గూడూరు మండలం పోలవరం 11వ వార్డును టిడిపి గెలుపొందింది. జిల్లాలో మొత్తం రెండు సర్పంచ్, 31 వార్డులకు నోటిఫికేషన్ విడుదల చేయగా, ఒక సర్పంచ్, 28 మంది వార్డు సభ్యుల పదవులు ఇప్పటికే ఏకగ్రీవం అయ్యాయి. పెడన నియోజకవర్గంలో ఒక సర్పంచ్ స్థానానికి, మూడు వార్డులకు ఎన్నికలు జరిగాయి. పెడన మండలం కొంగంచర్ల సర్పంచ్‌గా లోయ ఊహ (వైసిపి), బంటుమిల్లి నాలుగో వార్డుకు గొల్ల సృజన (వైపిపి), పెడన మండలం కాకర్లమూడి నాలుగో వార్డులో గుడిసె లక్ష్మీతిరుపతమ్మ (టిడిపి) విజయం సాధించారు. గూడూరు మండలం పోలవరం 11వ వార్డులో వీరంకి నాగమణి (టిడిపి), కంకిపాడు తొమ్మిదో వార్డులో మొలబంటి దుర్గాప్రసాద్ (వైసిపి, ఉయ్యూరు మండలం గండిగుంట పదో వార్డులో వీరంకి పాండు రంగారావు (టిడిపి), పమిడిముక్కల మండలం అలినకిపాలెం ఆరోవార్డులో షబానా జహా (వైసిపి), ఉంగుటూరు మండలం తేలప్రోలు నాలుగో వార్డులో వింతా శ్రీనివాసరెడ్డి (వైసిపి), బాపులపాడు మండలం మల్లవల్లి ఆరో వార్డులో వైసిపి అభ్యర్థి విజయం సాధించారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. No. 49/2018

Between:

గొలుగూరి వెంకటేశ్వర రెడ్డి

...Plaintiff / వాది

మరియు

బుర్రా రాజమోహన్

...Defendant / ప్రతివాది

పై నెంబరు కేసులో వాది మీకు అనేకసార్లు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినా మీరు తీసుకోనందున పై నెంబరు కేసు **తేది 21-08-2023కి** మీకు నోటీసు నిమిత్తం వాయిదా ఉన్నది. పై కేసులో మీకు ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో మీరు **ది. 21-08-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

V.L. నారాయణ రెడ్డి, M.Com., L.L.B.

వాది తరపు అడ్వకేట్

అనపర్తి గ్రామం, అనపర్తి మండలం

తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

సెల్: 98669 52024, 89191 34333

చరిత్రను కళ్లకుకట్టే సాధనం ఫొటోగ్రఫీ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం డివిజన్ ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్లోని లూయిస్ డాగురే విగ్రహం వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ విగ్రహాన్ని పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం లీగల్ అడ్వైసర్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ కోటి అక్షరాల భావాన్ని ఒకేసారి ఛాయాచిత్రం చూపిస్తుందని, గత చరిత్రను నేటి తరానికి రాబోయే తరాలకి అందించే ఏకైక సాధనం ఫోటోగ్రఫీ అన్నారు. ఫోటోగ్రాఫర్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బాలాజీ విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్లు సతీష్, రాఘవ మాట్లాడుతూ నేటి తరం ఫోటోగ్రాఫర్లకు స్ఫూర్తిని అందిస్తూ దక్షిణ భారతదేశం మచిలీపట్నంలో మొట్టమొదటి డాగురే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు చిలంకుర్తి శేషు, కోశాధికారి ఎంవివి శ్రీరామ్, గౌరవ అధ్యక్షులు కోక సత్యనారాయణ, పలువురు సంఘ నాయకులు, ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం, పళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. **ప్రజాశక్తి - పమిడిముక్కల :** గత స్మృతులను నెమరు వేసుకోవడానికి అందాలను తీర్చిదిద్దడానికి ప్రపంచ దేశాలలో జరిగే వింతలను ఫోటోగ్రఫీ ద్వారా తెలియజేయవచ్చని ఉయ్యూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వరావు అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలో తోట రాంబాబును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు. రాంబాబుకు ఫోటోగ్రఫీలో ఉన్న అనుభవం దృష్ట్యా సన్మానం చేస్తున్నామన్నారు. లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాల్లో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కెసిపి జనరల్ మేనేజర్ పున్నారావు, నాగ సుబ్రహ్మణ్యం, సూర్యారావు, శ్రీనివాసరావు, అమర్నాథ్, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో లూయిస్ విగ్రహాన్ని పూలమాలలువేస్తున్న దృశ్యం

పాండురంగారావును పూలమాలతో అభినందిస్తున్న టిడిపి నాయకులు

గండిగుంటలో టిడిసి మద్దతుదారుడు విజయం

ప్రజాశక్తి -ఉయ్యూరు : గండిగుంట 10వ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారుడు వీరంకి పాండురంగారావు విజయం సాధించారు. టీడీపీ, వైసీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకు న్న ఈఎన్నికల్లో టీడీపీ మద్దతుదారు 31 ఓట్ల ఆదిఖ్యతతో వైసీపీ మద్దతు దారుడు మోర్ల యోగేశ్వరరావుపై విజయం సాధించాడు. వార్డు పరిధిలో 394 ఓట్లకు గాను 271 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పాండు రంగారావుకు 151 ఓట్లు రాగా యోగేశ్వరరావుకు 120ఓట్లు వచ్చాయి. ప్రతిష్టాత్మక ఎన్నికలో విజయం సాధించిన పాండురంగారావును మాజీ సర్పంచ్ నాదెళ్ల టీడీపీ నాయకులు నాదెళ్ల యుగందర్ ప్రసాద్, కొండప్రవీణ్, దండమూడి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటు బరావు, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి తదితరులు అభినం దించారు. ఉయ్యూరు పట్టణ ఎస్సై ఎన్.వీరప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలో పోలీసు బందో బస్తు నిర్వహించారు. కంకిపాడు సీఐ శ్రీనివాస్ పోలింగ్ కేంద్రం సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు.

బంటుమిల్లి 4వ వార్డులో వైసిపి అభ్యర్థి విజయం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి గ్రామపంచాయితీ 4వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో 111 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి గెలుపొందారు. మొత్తం పోలైన ఓట్లు 307 కాగా, వైసిపికి చెందిన అభ్యర్థి గొల్లపూడి సృజనకు 207 ఓట్లు రాగా, టిడిపికి చెందిన అభ్యర్థి బేతపూడి మంజులకు 96 ఓట్లు, చెల్లని ఓట్లు 4 వచ్చినట్లు ఎన్నికల అధికారి గుత్తికొండ కిషోర్ తెలిపారు. గెలుపొందిన అభ్యర్థికి గుత్తికొండ కిషోర్ చేతుల మీదగా డిక్లరేషన్ ఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా బంటుమిల్లి ప్రెసిడెంట్ సుజ్ఞానం కష్ణవేణి, సుజ్ఞానం సతీష్, సుజ్ఞానం మహేష్, రవి చందర్, కమల్ భాష తదితర వైసీపీ నాయకులు గెలుపుకి ఎంతగానో ఉపయోగ పడ్డారని గొల్లపూడి సజిని అన్నారు.

గొల్లపూడి సృజనకు డిక్లరేషన్ ఫారమ్ అందిస్తున్న అధికారులు

ప్రచార ఆర్భాటం కోసం బురదచల్లడం తగదు : వైసిపి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఈనెల 17వ తేదీన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్ తన గ్రామ సచివాలయ నిర్మాణం విషయమై గందరగోళం సష్టించడంతో, సజావుగా సభ జరగని కారణంగా పోలీసులు గౌరవంగానే తీసుకువెళ్లి బయట కూర్చోబెట్టారని ఈ విషయాన్ని రాజకీయం చేస్తూ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వల్ల కుమార్ రాజాతో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం తగదని ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజా సమస్యల పరిష్కార వేదిక మండల పరిషత్ కార్యాలయం కాదని బయటకు వచ్చాక అనేక రాజకీయాలు చేసుకోవాలని, తన గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని చర్చించి సామరస్యంగా పరిష్కరించుకుని గ్రామ అభివద్ధికి తోడ్పాడాలన్నారు. మండలంలో 13 సచివాలయాలకు గాను కేవలం రెండు సచివాలయాలే పూర్తయ్యాయని, మిగిలిన సచివాలయాలు నిర్మాణ దశలో ఉన్నాయని అందులో బొడ్డపాడు సచివాలయం కూడా ఒకటే అని త్వరగా పూర్తిచేసి గ్రామానికి అప్పగిస్తామని

తెలిపారు. ఈ విషయం బొడ్డపాడు సర్పంచ్ కూడా తెలిపామని, అతను కావాలనే రాద్ధాంతం చేస్తూ వైసీపీ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. మాజీ ఎంపీపీ కళ్ళ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ పామర్రు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మాటలు అదుపు చేసుకొని జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. 2024 తర్వాత నియోజకవర్గంలో నిలిచే నాయకుడు ఎవరో ప్రజలు తెలుస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మల్లంపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు మరీదు మధుబాబు, కాసర్నైనా అనురాధ, సర్పంచులు బొమ్మ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సేలం రమేష్, ఆరేపల్లి శివరామకష్ణ, ఉప సర్పంచ్ పిఎస్ కోటేశ్వరరావు మర్రెడ్డి శశి రెడ్డి, కిలారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

వంతెన నిర్మించేంత వరకు

తాత్కాలిక రహదారి ఏర్పాటు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పాత ఎడ్ల లంక కృష్ణానది పాయవద్ద శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టే అంతవరకు ఆ ప్రాంతంలో తాత్కాలిక రహదారి నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. ఇటీవల కష్ణా నదికి వచ్చిన వరదల వల్ల కోతకు గురైన ప్రాంతాన్ని శనివారం ఎమ్మెల్యే రమేష్ బాబు కష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావుతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డకు వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వంతెన నిర్మించే వరకు గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా నదిలో రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో కూడా సంప్రదించి రహదారి నిర్మాణానికి ప్రణాళికలు ఎస్టిమేట్లు రూపొందించవలసిందిగా ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే ఎదురు మొండి ఏటిమాగా బ్రిడ్జి నిర్మాణానికి సంబం ధించి టెండర్లు పిలుస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా అవనిగడ్డ కోడూరు రహదారి కూడా నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, ఎంపిటిసి ఎం ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు



తేలప్రోలు నాలుగో వార్డులో శ్రీనివాసరెడ్డి గెలుపు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం తేలప్రోలు 4 వార్డుకు శనివారం జరిగిన ఎన్నికలో వైసిపి అభ్యర్థి శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. పోలింగ్‌లో మొత్తం పోలైన ఓట్లు 383లో టిడికి అభ్యర్థి గుల్లిపల్లి సందీప్‌కు 151 ఓట్లు, వైసిపి అభ్యర్థి వింత శ్రీనివాసరెడ్డి కి 225 ఓట్లు, నోటా 04, చెల్లనవి :03 వచ్చాయి. దీంతో శ్రీనివాసరెడ్డి 74 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల అధికారులు గెలుపు పత్రాలను అందజేశారు.

వైసిపి అభ్యర్థి విజయం

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని అల్లినాకి పాలెం ఆరో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి షబానా జహీర్ గెలుపొందారని పమిడిముక్కల ఎండిఒ విటల్ పాల్ అన్నారు. శనివారం జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఫాతిర్ ఫాతిమాకు 68 ఓట్లు రాగా, షబానా జహీర్‌కు 79 ఓట్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి కె.సుబ్రహ్మణ్యం, ప్రొసిడింగ్ అధికారి యు. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డిక్లరేషన్ ఫారమ్ అందిస్తున్న అధికారులు

మాట్లాడుతున్న చుక్కపల్లి అరుణ్‌కుమార్

ఫుట్‌వేర్ యూనిట్లపై బిఎస్ఐ నిబంధనలు వాయిదా వేయాలి

- ఎపి ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ చుక్కపల్లి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఫుట్‌వేర్ , క్యాజువల్ ఫుట్‌వేర్, ఫ్యాషన్ ఫుట్‌వేర్ తయారీ యూనిట్లపై బిఐఎస్ నిబంధనల అమలును వాయిదావేయాలని ఎపి ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ చుక్కపల్లి అన్నారు. గాంధీనగర్‌లోని అసోషియేషన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ సేఫ్టీ షూస్ మరికొన్ని కోవలకు చెందిన ప్రొడక్టులను బిఐఎస్ పరిధిలోకి గత జులై 1 నుండి అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. స్పోర్ట్స్ షూస్, సాదారణ ఫుట్‌వేర్‌లకు సంబంధించిన బిఐఎస్ అమలు ప్రక్రియను త్వరలో అమలు చేయనున్నారని తెలిపారు. సాంప్రదాయ వత్తులుగా తయారయ్యే చెప్పుల తయారీకి భారత ప్రమాణాలను నిర్ధేశించడం వలన లక్షలాది పేద, మధ్య తరగతి చెప్పుల తయారీదారులు అనేక కష్టనష్టాలకు లోనవుతు న్నారని అన్నారు. సాధారణ ఫుట్‌వేర్ ను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఫ్రాఫిట్ షఉ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బి.యస్. కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, పలువురు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

మానవత్వపు విలువలు పెంపొందించాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మానవత్వపు విలు వలు ప్రతిఒక్కరిలో పెంపొందించాలని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. శనివారం ప్రపంచ మానవత్వం దినోత్సవ సందర్భంగా స్థానిక పద్మావతి జూనియర్ కాలేజ్ విద్యార్థులు కళాశాల నుండి డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ విద్యార్థుల ర్యాలీనీ లంకిశెట్టి బాలాజీ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో మానవత్వ విలువలు పాటించి మానవ సేవే మాధవ సేవ వలె తమ తోటి వారికి సహాయం చెయ్యాలని అన్నారు. మానవత్వ సంస్థ అధ్యక్షులు పి సాయి కష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలోపద్మావతి కళాశాల ప్రిన్సిపాల్ తలశిల దామోదర్, సేవ సంస్థ చైర్మన్ ఉల్లి రంగారావు, రిటైర్డ్ ఎంఈఓ కారుమురి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

సామూహిక వినతిపత్రం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : ఆగస్టు 21వ పని బంద్ చేద్దాం! సెంట్రల్ ఎమ్మెల్యే కి సామూహికంగా వినతిపత్రం పత్రం ఇద్దాం !కార్య క్రమాన్ని ర్యాలీని జయప్రదం చేయాలని కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. బాబూరావు కోరారు. సిఐటియు నగర్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన సంక్షేమ బోర్డును మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తూ సర్క్యులర్ 1214 ను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని మండిపడ్డారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.గోవింద్ మాట్లాడుతూ ఆగస్టు 21వ తేదీ నందమూరి నగరు సాయిబాబు గుడి వద్ద నుండి సెంట్రల్ ఎమ్మెల్యే కార్యాలయం వరకు జరిగే ర్యాలీ ఎమ్మెల్యేకి సామూహి కంగా వినతిపత్రం ఇద్దాం కార్యక్రమంలో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొనాలని కోరారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.పవన్ కుమార్, సింహ గిరీష్ ,దాసరి ప్రసాదు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి : ఎంఎల్‌సి లక్ష్మణరావు

ఎమ్మెల్సీ కే.ఎస్ లక్ష్మణరావు

మాట్లాడుతున్న కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ : మాచవరం ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా సమావేశాల బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం అధికారులకు వచ్చాక జాతీయ విద్యావిధానం పేరుతో మొత్తం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన అన్నారు. ఎన్సీఈఆర్టీ సిలబస్ లో స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను కూడా తొలగించటం ఏమిటని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకి ప్రభుత్వం ఇస్తున్న జగనన్న అమ్మఒడి పథకం పూర్తిగా ఇవ్వడం లేదని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారులకు వచ్చాక విద్యారంగంలో ఉన్న సమస్యలును పరిష్కరించకపోగా, గత ప్రభుత్వంలో అమలు చేసిన విద్యా పథకాలను అన్ని కూడా రద్దు చేసిందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సి. హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కె.రాజు, మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు టి.ప్రవీణ్,ఎం. రమణ మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని దాన్లో భాగంగా ఈ రెండు రోజులు పాటు జరుగుతున్న ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా ప్లీనరీ సమావేశాల్లో భవిష్యత్ కర్తవ్యాలు తీసుకొని రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సి. హెచ్ వెంకటేశ్వరావు, డివైఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పి.కృష్ణ, మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు టి.ప్రవీణ్, రమణ, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి కే.రాజు, విజయవాడ నగర కార్యదర్శి మన్మథ, నగర అధ్యక్షుడు కుమారస్వామి, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎం.పునీత్ వర్మ కె.పథ్వి, ఆనంద్, యమునా జ్వలిత, చిన్నారి, జ్యోతి, ధరణి, తదితరులుపాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.